తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
1 మే 2024
సంపుటి : 01
సంచిక : 333
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఫలితాలు ఏదైనా ప్రభంజనం 'షైన్' దే

**Subject wise 10 GPA**

TELUGU - 222 MATHS - 265
HINDI - 166 SCIENCE - 248
ENGLISH - 125 SOCIAL - 213

**Overall GPA**

9.8 - 56 9.3 - 43
9.7 - 50 9.2 - 55
9.5 - 56

## 40 GPA 10/10

| Name | HT. No. |
|---|---|
| P AKSHARA | 2412104863 |
| Chandra Hasini K | 2412105101 |
| Hasika Reddy P | 2412108768 |
| Hasmitha Reddy K | 2412109118 |
| Medha Sree N | 2412108834 |
| Rithika G | 2412104160 |
| Sahasra P | 2412105041 |
| Saishivani A | 2412105133 |
| Sharanya Sree K | 2412108450 |
| Siri Patel A | 2412108444 |
| Spoorthi B | 2412104919 |
| Veni T | 2412104192 |
| Aashritha Reddy N | 2412108730 |
| VAISHNAVI T | 2412103183 |
| AKSHITHA CH | 2412104845 |
| HINDU K | 2412105069 |
| HASINI K | 2412105075 |
| VYSHNAVI T | 2412105157 |
| GAYATHRI L | 2412108774 |
| SHIRISHA K | 2412108972 |
| AISHWARYA RATHOD B | 2412104405 |
| GREESHMA E | 2412104423 |
| HAMSIKA M | 2412104353 |
| HASINI P | 2412105017 |
| HARINI K | 2412104917 |
| MANVITHA REDDY G | 2412104979 |
| MRUDULA SRI B | 2412104381 |
| SAI SANTHOSHINI K | 2412105129 |
| VARSHITHA M | 2412104503 |
| PRAVALIKA A | 2412104351 |
| ANIRUDH SINGH T | 2412104921 |
| VISHAL G | 2412104511 |
| THANOJ V | 2412102645 |
| Vishal G | 2412104511 |
| Varshith G | 2412104935 |
| Sai Abhinav G | 2412104349 |
| Gnaneshwar P | 2412104196 |
| Bhavyesh V | 2412104146 |
| Aneesh Teja B | 2412109104 |
| Akhib Ali MD | 2412104811 |

## 56 GPA 9.8/10

| Name | HT. No. |
|---|---|
| Anshitha T | 2412108632 |
| Harshitha P | 2412104218 |
| Hasita S | 2412105121 |
| Hrushika K | 2412108500 |
| Indu R | 2412108620 |
| Samhitha CH | 2412108502 |
| Sharath Hasini Y | 2412108874 |
| Siri | 2412104200 |
| Srivalli G | 2412108790 |
| Vyshnavi L | 2412104252 |
| Sharanya K | 2412108814 |
| Tejaswini Ch | 2412108866 |
| Vyshnavi S | 2412108988 |
| Harshitha R | 2412108580 |
| Thanuja N | 2412108550 |
| SRIVARSHA G | 2412103261 |
| NITHYANANDINI J | 2412102373 |
| VISHWAJA P | 2412102325 |
| RISHIKA B | 2412103003 |
| KRUTHIKA B | 2412104359 |
| VINOOTHNA REDDY E | 2412105003 |
| AKSHAYA P | 2412109074 |
| KOUSHIKA D | 2412104447 |
| VERONIKA SAI I | 2412104901 |
| MALEEHA | 2412104312 |
| NANDHIKA B | 2412104509 |
| PREETHI N | 2412104389 |
| RISHITHA B | 2412105137 |
| RITHIKA D | 2412104479 |
| SAANVITHA D | 2412105015 |
| SHRAVYA M | 2412105065 |
| SUNJUKTA G | 2412104525 |
| MANHA SABEEN | 2412104401 |
| VINUTHNA A | 2412104202 |
| DEEKSHITH B | 2412104399 |
| KOUSHAL G | 2412104825 |
| PRANEETH O | 2412104186 |
| SATHISH CHANDRA B | 2412104507 |
| VARSHITH M | 2412104465 |
| VARUN SANDESH K | 2412105091 |
| DHANUSH REDDY S | 2412108844 |
| SYED UZAIR | 2412105143 |
| KRUTHVIK G | 2412105067 |
| SAI CHANDU R | 2412103327 |
| MD.AYAAN | 2412103033 |
| RAKESH M | 2412103243 |
| CHERISHWAR M | 2412102807 |
| MOHAN NAIK G | 2412102983 |
| ABHIRAM G | 2412102565 |
| Vishnuvardhan M | 2412104841 |
| Sourabh Varma R | 2412108998 |
| Sai Varshith CH | 2412104513 |
| Nithesh Reddy K | 2412104885 |
| Koushal J | 2412104505 |
| Karthikeya D | 2412108726 |
| Haricharan V | 2412104276 |

## IPE 2023-24 TOPPERS

**468** I-MPC — R. SANJAY HT.No.2438105683

**436** I-BPC — D. INDHU HT.No.2438104737; K. SAHASRA HT.No.2438103040; E. SAHITHI HT.No.2438104400; S. SAI PRASHANTHI HT.No.2438105968; Y. CHANDANA HT.No.2438101585; V. NIVEDITHA HT.No.2438104949

**992** II-MPC — V. SARAYU HT.No.2438203066

**991** II-BPC — T. HOMAPRIYA HT.No.2438202138

SHINE
Contact: 8790 956 956

# SHINE

HIGH SCHOOLS
JUNIOR COLLEGES

Our Branches: Balasamudram | Hunter Road | Ram Nagar | Naimnagar | Nakkalagutta | Erragattugutta

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
1 మే 2024
సంపుటి : 01
సంచిక : 333
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# అమిత్ షాను ఆవహించిన కేసీఆర్ ఆత్మ

- అందుకే ఢిల్లీ పోలీసులను పంపారు
- తెలంగాణకు పట్టిన చీడ కెసిఆర్
- దేశంలో జరగబోయేవి ఫైనల్స్
- ఇందులో కాంగ్రెస్‌ను గెలిపించాలి
- బిఆర్ఎస్, బిజెపిల మధ్య అవగాహన ఉంది
- పరకాల జనజాతర సభలో రేవంత్ రెడ్డి



**తరంగాలు -వరంగల్,**

కేసీఆర్ ఆత్మ అమిత్ షాను ఆవహించిందని.. అందుకే తనపై ఢిల్లీలో కేసు పెట్టారని సిఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అమిత్ షా ఢిల్లీ నుంచి కాంగ్రెస్ భవన్ కు పోలీసులను పంపారని రేవంత్ రెడ్డి అన్నారు. పరకాల జన జాతర సభలో రేవంత్ రెడ్డి కేసీఆర్, నరేంద్ర మోదీలపై మండిపడ్డారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీల పక్షాన నిలబడితే గుజరాత్ పెత్తందారులు, ఢిల్లీ సుల్తాన్ లు కేసు పెట్టారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కార్యకర్తలు అండగా నిలబడితే ఢిల్లీ అయినా గుజరాత్ అయినా భయపడే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర సంస్థలు అయిన ఈడీ, ఇన్కమ్ టాక్స్ లతో దాడులు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ పౌరుషం ఎవరి ముందు తల వంచేలా చేయబోదని అమిత్ షాను ఉద్దేశించి అన్నారు. ఢిల్లీ పోలీసులే కాదు, సరిహద్దుల సైన్యాన్ని దింపినా -మిగతా 2 లో



## కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

- రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగింపు
- ఫేక్ వీడియోపై తీవ్రంగా స్పందించిన అమిత్ షా
- రిజర్వేషన్ల బలోపేతం బిజెపికే సాధ్యం అని వెల్లడి
- మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించబోమని స్పష్టీకరణ

**తరంగాలు-న్యూఢిల్లీ,**

రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని -మిగతా 2 లో


## మళ్లీ అమ్మాయిలదే హవా



- ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- నిర్మల్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు

**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు -మిగతా 2 లో



## నిప్పులు కక్కుతున్న భానుడు

-ఎండలకు తోడు ఉక్కపోతలు

హైదరాబాద్
రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మండే ఎండలకు తోడు ఉక్కపోతకు ప్రజలు ఉకిరిబికిరి అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా దాదాపు ఐదు డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొద్ది రోజులుగా ప్రమాద హెచ్చరిక స్థాయి 45 డిగ్రీల మారును దాటి ఎండలు మండుతున్నాయి. ఏడు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. -మిగతా 2 లో

# భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్

- అమబద్ధాలు, ఓటుబ్యాంక్ రాజకీయాలు
- బిజెపి పదేళ్లలో దేశం ఎంత అభివృద్ధి
- రాష్ట్రంలో బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- డబుల్ ఆర్ ట్యాక్స్‌తో కాంగ్రెస్ వసూళ్లు
- మరోమారు బిజెపికి ఓటేస్తే మరింత అభివృద్ధి
- మెదక్ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు



**తరంగాలు-మెదక్,**

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఎన్నికల వేడి కొనసాగుతూనే ఉంది. ఎన్నికలకు మరికొన్ని రోజులే సమయం ఉండటంతో అన్ని పార్టీలు ప్రచారంలో జోరు పెంచేశాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేశారు. తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లోఎక్కువ సీట్లు దక్కించుకోవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి నేతలు తెలంగాణలో వాలిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా.. తాజాగా మోదీ విచ్చేశారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని ఆరోపించారు. భాజపా ఎన్నికల ప్రచారంలో మెదక్ జిల్లా అల్లాదుర్గంలో -మిగతా 2 లో

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియింక దూరం

ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం



న్యూఢిల్లీ,
లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. -మిగతా 2 లో




## పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి,అక్రమాలు

- అయినా మళ్లీ అబద్దాలతో మోసం చేసే యత్నం
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

**తరంగాలు-ఖమ్మం,**

పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పాపాలపై స్పందించకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతున్నారని మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలపై ఇంతవరకు స్పందించలేదన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, చిప్ప అందించిన ఘనుడు -మిగతా 2 లో





## కేజ్రీవాల్ అరెస్ట్‌పై సుప్రీం విచారణ

- శుక్రవారం లోగా సమాధానం చెప్పాలి
- ఇడిని ఆదిశించిన న్యాయస్థానం

**తరంగాలు-న్యూఢిల్లీ,**

ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన అరెస్టును వ్యతిరేకిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవారంనాడు విచారణ జరిగింది. కేజీవ్రాల్‌ను అరెస్టు చేసిన సమయంపై స్పందించాల్సిందిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. 'వ్యక్తి స్వేచ్ఛ అనేది చాలా ముఖ్యం' అని కోర్టు -మిగతా 2 లో

# నిప్పులు కక్కుతున్న భానుడు

(మొదటి తరువాయి)

నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.4 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాలోని మాటూరు, తిమ్మాపురంలో 45.1 డిగ్రీలు, నిడమనూరు, కామారెడ్డిగూడెంలో 44.8, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో 45.3 , ములుగు జిల్లా మంగపేటలో 45.3, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లేగొరి మండలం రాగొంలో 45.2, ఖమ్మం జిల్లా చింతకానిలో 45.1, వనపర్తి జిల్లా పాన్గల్‌లో 45.1, జగిత్యాల జిల్లా వెల్గటూరులో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్‌ను జారీ చేసిం ది. మహబూబాబాద్, నిజామాబాద్ సహా పలు జిల్లాల్లో 44.9 డిగ్రీల ఎండ తీవ్రత కొనసాగింది. ఖమ్మం, ములుగు జిల్లాల్లో వడగాలులు వీచినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం కూడా ఉష్ణోగ్రతల తీవ్రత కొనసాగుతుందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. సోమవారం ఏడు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు, మరో 26 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిరుడు ఏప్రిల్‌తో పోలిస్తే 4.5 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. గత ఏప్రిల్ 29న రాష్ట్ర సగటు అత్యధిక ఉష్ణోగ్రత 40.9 డిగ్రీలుగా రికార్డయింది. నిరుడు 11 జిల్లాల్లో 35 డిగ్రీలలోపు, 22 జిల్లాల్లో 35 నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని, వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# కేజ్రీవాల్ అరెస్ట్‌పై సుప్రీం విచారణ

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా అభిప్రాయపడింది.లోక్‌సభ ఎన్నికలకు కొద్ది ముందు ఎందుకు తన క్లయింట్‌ను అరెస్టు చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేజ్రీవాల్ తరఫు లాయర్ అభిషేక్ మను సింఘ్వి తన వాదనల సందర్భంగా ప్రశ్నించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం స్పందిస్తూ, 'స్వేచ్ఛ అనేది చాలా ముఖ్యమైన అంశం' అని స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు అరెస్టుపై కేజ్రీవాల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఈడీ తరఫు న్యాయవాదిని జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారు. వచ్చే శుక్రవారం మధ్యాహ్నం లోగా స్పందన తెలియజేయాలని ఈడీకి గడువు విధించారు. కాగా, ఈ నెల ప్రారంభంలో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టును సమర్థించింది. దర్యాప్తునకు ఆయన సహకరించనందు వల్లే అరెస్టు చేయడం మినహా ఈడీకి మరో గత్యంతరం లేకపోయిందని కోర్టు అభిప్రాయపడింది. లోక్‌సభకు ఎన్నికలకు ముందు మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది

# మళ్లీ అమ్మాయిలదే హవా

(మొదటి తరువాయి)

89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా పదో తరగతి ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. బాలురు కంటే 3.81 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రైవేట్ విద్యార్థుల్లో 49.73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వీరిలో బాలురు 47.40 శాతం, బాలికలు 54.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌లో కూడా బాలురు కంటే బాలికలు 6.74 శాతం అధికంగా ఉత్తీర్ణత పొందారు. ఈ సంవత్సరం 3927 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం 6 పాఠశాలల్లో మాత్రమే జీరో పాస్ పర్సెంటైల్ నమోదైంది.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. ఇకపోతే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.

# లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియింక దూరం

(మొదటి తరువాయి)

ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు.

# భారత్‌ను అప్పుల ఊబిలోకి నెట్టిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగించారు. ' కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో అందరూ చూశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అబద్దాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, అవినీతి చేస్తుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుంది. ఆ పంచ సూత్రాలు.. అవినీతి, అబద్దాలు, మాఫియా, కుటుంబ పాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని ఆ పార్టీ చూస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా సూపర్ హిట్ అయిన సంగతి మీ అందరికీ తెలుసు. ఈరోజు తెలంగాణలో డబుల్ 'ఆర్' ట్యాక్స్‌పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వ్యాపారులు, గుత్తేదార్లు దొడ్డిదారిలో ఈ ట్యాక్స్ కడుతున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా వల్ల ప్రపంచమంతా గర్వపడితే.. డబుల్ ఆర్ ట్యాక్స్‌తో దేశం సిగ్గుపడుతోంది. పారిశ్రామిక వేత్తల నుంచి వసూలు చేస్తున్న ఆర్‌ఆర్ ట్యాక్స్‌తో దిల్లీకి కప్పం కడుతున్నారు. గతంలో భారాస ఎలా అవినీతికి పాల్పడి తెలంగాణను దోచుకుందో.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే భాజపా అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పొరపాటున కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మన వారసత్వ సంపద నుంచి కొత్త ట్యాక్స్ వసూలు చేస్తామంటున్నారు. తల్లిదండ్రులు సంపాదించిన దాంట్లో నుంచి 55శాతం ఆస్తి మన పిల్లలకు దక్కకుండా కాజేసేందుకు కుట్రలు పన్నుతోంది. ఇలాంటి భయానక నిర్ణయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాళేశ్వరం అతిపెద్ద కుంభకోణం. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారాస దోచుకుందని అప్పుడు ప్రతిపక్షంలోఉన్న కాంగ్రెస్ ఆరోపించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ భారాసను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. అవినీతిలో ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. రైతులను భగవత్ స్వరూపులుగా భాజపా చూస్తోంది. తెలంగాణలో 100 రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పి కాంగ్రెస్ రైతులను మోసం చేసింది. వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామన్న ఆ పార్టీ హామీ నెరవేరలేదు. పేదలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలని కాంగ్రెస్ చూస్తోంది. హైదరాబాద్‌లో పండుగలు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలు. ఓ వర్గం వారి ఓట్ల కోసం మిగతవారిని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణను మొన్నటి వరకు భారాస దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది. అయోధ్యలో రామమందిరం 500 ఏళ్ల భారతీయుల స్వప్నం. దిల్లీలో పటిష్ఠమైన ప్రభుత్వం లేక ఇన్నాళ్లూ ఆకల సాకారం కాలేదు. మీ అందరి సహకారంతో, మీరు వేసిన ఓటుతో అయోధ్యలో భవ్యమైన దివ్యమందిరం నిర్మాణం సాధ్యమైంది. మీరు వేసే ఒక్కొక్క ఓటుతో మీ కలలు సాకారం చేస్తాం అని అన్నారు. ఉమ్మడి ఏపీలో 2004–09లో రికార్డు స్థాయిలో కాంగ్రెస్ ఎంపీలను గెలిపించారు. కానీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కులను ఆ పార్టీ ఏవిధంగా కాలరాసిందో కళ్లారా చూశారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత్, మరాఠాలకు కాంగ్రెస్ న్యాయం చేయలేదు. 26 బీసీ కులాలను కేంద్ర జాబితాలో చేర్చకుండా రాత్రికి రాత్రి ముస్లింలను ఓబీసీ జాబితాలో చేర్చింది. ఎస్సీ వర్గీకరణకు నేను అనుకూలం కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అత్యయిక పరిస్థితి విధించిన చరిత్ర కాంగ్రెస్‌ది. రాజ్యాంగంలో మతపరమైన రిజర్వేషన్లకు తావులేదు. రాజ్యాంగం అంటే విత్ర గ్రంథంగా భావిస్తాం. రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు గౌరవం లేదు. తొలి ప్రధాని నెహ్రూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే.. ఇందిరగాంధీ తూట్లు పొడిచారు. రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడింది భాజపా మాత్రమే' అని ప్రధాని మోదీ వివరించారు

# అమిత్ షాను ఆవరించిన కెసిఆర్ ఆత్మ

(మొదటి తరువాయి)



తెలంగాణకు ఎట్లా వస్తారో చూస్తానని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు. నిజాం విముక్తి నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ పీడ అయిన కేసీఆర్ ను వదిలించుకున్నామన్నారు. ఓటర్లు చంద్రశేఖర్ రావు లాంటి పాము తోక, నడుముపై తొక్కారని..అందుకే చిన్నగా పడగలేస్తుందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో జరగబోయే ఎన్నికలు ఫైల్స్ అని.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని అన్నారు. నామా నాగేశ్వరరావుకు మద్దతుగా కేసీఆర్ చేసిన ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపైనా రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో హంగ్ వస్తుందని నామా నాగేశ్వరరావు మంత్రి అవుతారంటే దాని అర్థం ఏమిటని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ వేరు వేరు కాదని రేవంత్ రెడ్డి అన్నారు. రెండు పార్టీల ఆలోచనలు, ఎన్నికల విధానం ఒక్కటేనని అన్నారు. ఆరూరి రమేష్ ను బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పంపారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీని గెలిపించడానికి బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలారా మీ ఆత్మ గౌరవాన్ని బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని అన్నారు. కేసీఆర్ మాటలతో బీజేపీ బీఆర్ఎస్ పొత్తు స్పష్టమైపోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ముందు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుందని.. ఎన్నికల తర్వాత కేసీఆర్ తో పొత్తు పెట్టుకోబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్టే ఉందని అటు ఇటు ఎక్కుడు దిగుడే సరిపోతుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను రెండు లక్షల మెజార్టీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు. అంబేద్కర్ సిద్దాంతాలను అవలంబిస్తూ కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు ఇచ్చింది కాబట్టే అనేక మంది దళిత, గిరిజనులు ప్రజాప్రతినిధులు అయ్యారని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు రిజర్వేషన్లు రద్దు చేస్తామని.. మాకు 400 సీట్లు ఇవ్వాలని కోరుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ

(మొదటి తరువాయి)

స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అవినీతి,అక్రమాలు

(మొదటి తరువాయి)

కెసిఆర్ అన్నారు. మంగళవారం కూసుమంచిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామిని కూడా అమలు చేయని ఆయన ఈరోజు మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ.500 కే గ్యాస్ పథకాలు అమలు చేశామని తెలిపారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందన్నారు. తాము వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నామన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారన్నారు. రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతు న్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

# కాంగ్రెస్ ను ఇక తరమాల్సిందే

-పదేళ్ల అభివృద్ధిని,సంక్షేమాన్ని..వంద రోజుల్లో సమాధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..
-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





**తరంగాలు/పరకాల**

మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు తెలుపాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.మంగళవారం నియోజకవర్గంలోని పరకాల మండలం కామారెడ్డిపల్లి,అలియాబాద్,పోచారం,వెల్లంపల్లి,మల్లక్క పేట,వెంకటాపూర్,హైబోతుపల్లి,లక్ష్మీపురం,పైడిపల్లి,నాగారం గ్రామాలలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు ఉపాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశనైకే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు.కానీ కాంగ్రెస్ సర్కార్లో పచ్చని పంటలతో కళకళలాడే భూములు బీడుగా మారాయని విమర్శించారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను తరిమేయాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపాలని ప్రజలను కోరారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.కాంగ్రెస్,బిజెపి పార్టీలు రెండు ఒకటేనని ఆ పార్టీలకు ఓటువేసి ప్రజలు మల్లి మోసపోవద్దని సూచించారు.వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ని అత్యధిక మెజారిటితో గెలిపించుకొని కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలివేరు మొగిలి,మండల అధ్యక్షులు,వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి,మేడిపెల్లి శోభన్, కోరే రమేష్,గురిజపల్లి ప్రకాష్ రావు,ఆముదాలపల్లి అశోక్ గౌడ్,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు ,ఎంపిటిసిలు, నాయకులు ,కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తరగతులు నిర్వహించవద్దు

-ఎస్ఎఫ్ఐ - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను బంద్ విజయవంతం.
-ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్ .
-ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్.




**తరంగాలు / మహబూబాబాద్**

వేసవి కాలంలో తరగతులు నిర్వహిస్తే - విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు. ప్రైవేట్ స్కూల్లో మరియు కార్పొరేట్ స్కూల్లకు వత్తాసు పలుకుతున్న జిల్లా విద్యాశాఖాధికారి పై చర్యలు తీసుకోవాలి. సమ్మర్ క్యాంప్ పేరుతో విచ్చలవిడి ఫీజుల వసూలు చేస్తు, మానసికంగా విద్యార్థులను వేధిస్తున్నారని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి ఒకవైపు రాష్ట్రంలో 45 డిగ్రీల పైన ఎండలు మండుతుంటే ప్రజలు అల్లాడుతుంటే , విద్యార్థులకు వేసవి తరగతులు నిర్వహించడం పై విద్యార్థి శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు ? విద్యరంగాన్ని గాలికి వదిలేసిన విద్యాశాఖ అధికారులు...! తక్షణమే జిల్లాలో వేసవి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, పట్టణ నాయకులు బానోతు సింహాద్రి,గుండ్ల రాకేష్, అనిల్,ఏ ఐ ఎస్ ఎఫ్ పట్టణ నాయకులు వెంకటేష్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన 14 వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు



**తరంగాలు /పరకాల:**

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేష్, గందే అనిత కాంగ్రెస్ పార్టీ వీడి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ కొందరి మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ లో చేరి తప్పు చేశామని తెలిపారు.

**బిఆర్ఎస్ లో చేరిన బి.ఎస్.పి మండల అధ్యక్షులు..**

పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బి.ఎస్.పి మండల పార్టీ అధ్యక్షులు పెండేల మంహెందర్ ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ గట్టెక్కింది

-బిజెపి,కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలి
-డిజిటల్ యుగంలో శక్తివంతంగా సోషల్ మీడియా
-మాజీ మంత్రి దయాకర్ రావు



**తరంగాలు/తొర్రూరు**

మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యూత్, సోషల్ మీడియా , విద్యార్థి విభాగం విస్తృత సాయి సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వై.సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ ఆవిష్కరణల్లో అత్యంత ప్రభావవంతమైన ఆవిష్కరణ స్మార్ట్ ఫోన్ అని తెలిపారు.నేటి డిజిటల్ యుగంలో మీడియా కంటే శక్తివంతంగా సోషల్ మీడియా అవతరించిందని,మీడియా చేరుకోలేని ప్రాంతాల్లో సహితం సోషల్ మీడియా చేరుకోగాల్గుతుందని అన్నారు. మన ప్రభుత్వ హయంలో, మనం చేసిన మంచి పనులు ఇంకా ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను మరింత పదునుగా, చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్, రీల్స్ ఫేస్బుక్ పోస్టు కు లైక్, కామెంట్, షేర్ చేయాలనీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతి పోస్టు ఆయా గ్రామాల, మండలాల గ్రూపులకు సెండ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే విధంగా వాట్సప్ గ్రూపులు, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, ఎక్స్ వంటి వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఇందుకు మనమందరం కలసికట్టుగా పనిచేయటం అవసరమని, బిజెపి కాంగ్రెస్ పార్టీల తప్పుడు ఆరోపణలకు సరైన సమాధానం ఇవ్వాలి, లేకపోతే అమాయక ప్రజలు నమ్మే అవకాశం ఉంది, అందుకు అనుగుణంగా ప్రతి పోస్ట్ లో కామెంట్ చేయండి.... వాళ్ళ ఆరోపణలను తిప్పి కొట్టండి అని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పైన తక్షణమే స్పందించిన ఎంపీ ఓ



**పినపాక/తరంగాలు** ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చూస్తామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. పినపాక మండలం ఈ.బయ్యారం, పోతిరెడ్డిపల్లి, జగ్గారం, టీ కొత్తగూడెం గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో పోతురెడ్డిపల్లి గ్రామంలో ప్రధాన రహదారి మసీదు ఎదురుగా భగీరథ పైప్లైన్ లేకపోవటంతో తాగునీరుకి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే పైప్ లైన్ వేయడానికి పూనుకున్నారు. జెసిబి సహాయంతో స్థానిక సెక్రటరీని పిలిచి పైప్లైన్ పనులను చేపట్టారు. 24 గంటల్లో తాగునీరు అందిస్తామని తెలిపారు. గ్రామాలలో తాగునీరు సమస్య ఉంటే తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం







-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు....

**తరంగాలు ప్రతినిధి/రాయపర్తిట**

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మంగళవారం రాయపర్తి మండల పరిధిలోని మొరిపిరాల, శివరామ పురం, వంకుడోత్ తండా, పణ్యానాయక్ తండా, పోతిరెడ్డి పల్లి, కిష్టపురం,కొండూరు, పెరికేడు , సూర్య తండా, ఏకే తండా గ్రామాలలో వేరు వేరుగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మన పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలని కోరారు.ప్రతి కార్యకర్త యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని కోరారు. పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ గడపకు తీసుకువెళ్లాలన్నారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- తొర్రూరు డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ
- నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యం
- కల్పన ప్రచారంతో వరంగల్ పార్లమెంట్ యువతలో ఒక నూతనఉత్సాహం
-ప్రచారంలో కల్పనకు బ్రహ్మరథం పడుతున్న మహిళాలోకం
- బీ ఎస్ పీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి పంజా కల్పన



**తరంగాలు న్యూస్ తొర్రూరు....**
నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని, వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో ఆధరించి ఆశీర్వదించాలని బీఎస్పీ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి పంజా కల్పన అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పంజా కల్పన గెలుపు కోరుతూ 500మంది తో పాల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంజా కల్పన ఒక వ్యక్తి కాదు మీ అందరి బలంతో కూడిన శక్తిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలనలోనే మనకు సున్నం పెట్టింది. దగాకోరు దయాకర్ రావు తనకు అన్యాయం చేశారని అయినా నిరుత్సాహ పడకుండా తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నానని, మీ ప్రాంత బిడ్డను అక్కున చేర్చుకొని ఆదరించాలని కోరారు. ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటేస్తే దళిత దొర అహంకారానికి ఓటు వేసినట్టే అన్నారు. ప్రజలందరి అందరి కష్టకాలంలో పాలు పంచుకుంటా ననీ, ఎంపీ ఎన్నికల్లో ఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి ఆదరించి ఆశీర్వదించాలని, అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత మూడు నెలల నుండి వరంగల్ పార్లమెంట్ లోగల ఏడునియోజకవర్గాల ల్లో ప్రచారం చేపడుతూ వివిధ సామాజిక వర్గాలను కలుస్తూ ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రచారంలో ముందుకు కొనసాగుతున్నానని, తను చేపట్టిన ఉపాధ్యాయ వృత్తిని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వచ్చి ప్రజా క్షేత్రంలో తిరుగుతూ ప్రజల ఆదరఅభిమానాలను పొందుతూ ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్నామన్నారు. ప్రచారంలో తనకు 7 నియోజకవర్గాలలోని ప్రజలు నిరుద్యోగయువత మరియు మహిళా మణులు ముందుకొచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. తన 17 సంవత్సర ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు తనదైన శైలిలో విద్యాబోధనలు చేపట్టి వారిని ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తన వంతు బాధ్యతను వహించానని తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంతో పాటు వివిధ నియోజకవర్గాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల సంక్షేమమే తన లక్ష్యంగా భావించి వారికి గ్రూప్1 గ్రూప్2 గ్రూప్ 4 టెట్ మరియు ఉపాధ్యాయ ఎంట్రన్స్ లాంటి మరెన్నో ఉచిత శిక్షణ శిబిరాలతో పాటు ఉచిత భోజన వసతులను కల్పిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. దీంతోపాటు నియోజకవర్గంలోని మహిళల సాధికారిత కోసం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు ఉచిత భోజన



సదుపాయాన్ని కల్పించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కుట్టు మిషన్ పనిలో తర్ఫీదును అందించి మహిళల హృదయాలలో నిలిచారని సమాజంలోని మహిళలకు నిరుద్యోగ యువతీ యువకులకు మరియు వివిధ వర్గాల ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వరంగల్ పార్లమెంట్ లోని సామాజిక వర్గాల సంక్షేమం కేవలం పంజా కల్పనతోనే సాధ్యమవుతుందని మేధావులు కళాకారులు నిరుద్యోగ యువతీ యువకులు మరియు మహిళా లోకం భావిస్తూ రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పంజా కల్పన గెలుపే లక్ష్యంగా సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు, బీ ఎస్పి పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతా :ఎంపీ అభ్యర్ది నామ

**-మీలో ఒకడిని ఆశీర్వదించండి:నామ**
**-కాంగ్రెస్ వల్ల ఆటో కార్మికుల బతుకులు దిగజారాయి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం బస్టాండ్ లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆటోవాలాగామారారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్ కు పోయి ప్రయాణీకులను, ఆటోవాలా లను కలిసి, ఓట్లు అభ్యర్దిం చారు. పిలిస్తే పలుకు తాను ..మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను..మీ వాడిని మీలో ఒకడిని... ఆశీర్వదించండటూ నామ వారితో మమేకమయ్యా రు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్ కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.
ఈ సందర్భంగా అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న రోజువారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్దించారు.



**ఆటోవాలాగా నామ**
ఈ సందర్భంగా నామ స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యారు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామ తో గోస పడ్డారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామ కి వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్య లకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మ , గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీల్లో తాండ్ర కుమారుడు వినయ్ రావు ప్రచారం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చిన్న కుమారుడు తాండ్ర వినయ్ రావు మంగళవారం నాడు వైరా రూరల్ మండలంలో ఎస్సీ కాలనీలో తండ్రి విజయం కోసం పర్యటించారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో యువకుల బృందం వినయ్ రావు నేతృత్వంలో పాలడుగు, మల్లాపురం, గొల్లపూడి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పదేళ్ల కాలంలో మోడీ జీ దేశ సర్వతోముఖాభివృద్ధికి చేసిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ పార్టీ కరపత్రాలు పంచారు. డోర్ స్టిక్కర్స్ అంటించి ఓట్లు అర్థించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పీ ఎస్)



కార్యకర్తలు కూడా వారి వెంట ఉన్నారు. ఢిల్లీ లో డ్రోన్ కంపెనీ కి నేతృత్వం వహిస్తున్న రాష్ట్ర స్థాయి అథ్లెట్ అయిన వినయ్ రావు గత నెల రోజులుగా ప్రచార పర్వంలో పాల్గొంటున్నారు. గ్రామాల్లో ప్రజల స్పందన చాలా బాగుంది. ఓటర్లు మమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. వినోద్ రావు సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలను అదనుకుంటున్నాయి. ఖమ్మం కు దొరికిన ఒక విలక్షణ నేతగా ఆయన్ను భావిస్తున్నారు. ప్రజాదరణ ను చూస్తే అయన విజయం ఖాయం అని స్పష్టమయింది," అని వినయ్ రావు అన్నారు. కాంగ్రెస్ లో కుమ్ములాటలు ప్రజలు చూస్తున్నారనన్నారు. ఆయన బృందంలో మోర్చా, బీజేపీ నాయకులు కోటమర్తి సుదర్శన్, బండ్ల రీగన్, కందుల శ్రీకృష్ణ, మోదుగు సిలవ రాజు, నెల్లూరి కోటేశ్వర రావు, తగరం శ్రీనివాస్, పోచురి గోపాలకృష్ణ, దోసపాటి కళ్యాణ్, ఏపూరి శ్రీనివాస రావు, ఎం ఆర్ పీ ఎస్ కు చెందిన మోదుగు ఏసు, అర్జున్, కోటి తదితరులున్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు సన్మానం

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్...**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి:**
పోలీస్ శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా గడపాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులను ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సత్కరించారు.పదవీ విరమణ పొందిన వారిలో ఎస్సై బి.శ్రీనివాసరావు ,ఏఎస్సైలు పి.వసంతరావు(ఎస్బి),బి.నరసింహ రావు (భద్రాచలం టౌన్ పిఎస్),వై.వి.వి.సత్యనారాయణ (బూర్గంపాడు పీఎస్)లు ఉన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించి అధికారుల మన్ననలు పొంది పదవీ విరమణ పొందుతున్న అధికారులు నలుగురికి కృతజ్ఞతలు తెలియజేసారు.పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా గడపాలని,వారి జీవితం ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ పొందిన తర్వాత ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చూడాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,వైస్ ప్రెసిడెంట్ ఏసోబు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వినూత్న ప్రచారం

**-సమోసాలు కాల్చి ఓట్ల అభ్యర్ధన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
చింతకాని అమ్మా..బావున్నారావ్యాపారం ఎలా నడుస్తోంది.. గిట్టుబాటు అవుతోందా అంటూ కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి నాగులవంచ గ్రామంలో ఓ చిరు వ్యాపారి మహిళ తో ఇలా ముచ్చటించారు. ప్రచారంలో భాగంగా..రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి మంగళవారం సాయంత్రం ఇక్కడ ఆగి..టిఫిన్ సెంటర్ వద్దకు వెళ్ళారు. స్వయంగా కడాయిలో సమోసాలు వేసి..కాల్చారు. అక్కడే బజ్జీలు కొని తిన్నారు. మంత్రి పొంగులేటి, రఘు రాం రెడ్డి మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

# జైలులో కేజ్రీని కలిసిన పంజాబ్ సిఎం



**తరంగాలు-న్యూఢిల్లీ,**
తీహార్ జైలులో ఉన్న ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను పంజాబ్ సీఎం భగవంత్ మాన్ మంగళవారం కలుసుకున్నారు. కేజీవ్రాల్ ఆరోగ్యంగానే ఉన్నారని, ఇన్సులిన్ తీసుకుంటున్నారని వెల్లడించారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడుతూ 'లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా కూటమి' అభ్యర్థుల గెలుపు కోసం చురుగ్గా ప్రచారం సాగించాలి. ప్రజలు తన గురించి ఆందోళన చెందవద్దని ఎన్నికల సమయంలోతమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కేజీవ్రాల్ విజ్ఞప్తి చేశారు' అని మాన్ తెలిపారు.పంజాబ్‌లో గోధుమల ఉత్పత్తి, విద్యుత్ సరఫరా తదితర అంశాల గురించి కేజీవ్రాల్ తనను అడిగారన్నారు. అలాగే పంజాబ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన 158 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ క్లియర్ చేశారని చెప్పడంతో ఆ మాట విని ఎంతగానో సంతోషించారని చెప్పారు. ఇటీవల తన గుజరాత్ పర్యటన గురించి కూడా చెప్పానన్నారు. ప్రజల ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కేజీవ్రాల్ ఈ సందర్భంగా ప్రజలకు సందేశం ఇచ్చారన్నారు. కేజీవ్రాల్ అరెస్టయి జైలుకు వెళ్లాక సీఎం భగవంత్ మాన్ ఆయనను కలవడం ఇది రెండోసారి.


# దేశరక్షణ బీజేపీకే సాధ్యం

**- బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



**తరంగాలు -వనపర్తి** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే దమ్ము ధైర్యం ఉన్న ఏకైక వక్తి నరేంద్రమోదీ నే నని దేశరక్షణ కేవలం బీజేపీ తోనే సాధ్యమని బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు.. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరుతూ బచ్చురాం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలోని వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బచ్చురాం మాట్లాడుతూ నీతివంతమైన పరిపాలన నరేంద్రమోదీ తోనే సాధ్యమని,గత 10 సంవత్సరాల బిజెపి పాలనలో ఒక్క అవినీతి కుంభకోణాలు జరగకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత బీజేపీ కె దక్కిందని అన్నారు. రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులు,ఎరువుల పైన సబ్సిడీ, కూలీలకు ఉపాధిహామీ పథకం, యువకులకు శిక్షణ నైపుణ్యం తో పాటు ఉపాధి కల్పన, ముద్ర రుణాలు, ఇంటింటికి మరుగుదొడ్లు, కరోనా కష్ట కాలంలో ఉచితంగా టీకాలు, ఉచితంగా రేషన్ బియ్యం సరఫరా,సబ్ కే సాత్ సబ్ కే వికాస్ నినాదంతో ముందుకెళ్తున్న మోదీ ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ సీతారాములు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మధు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఎక్సలెంట్ బాషా హై స్కూల్ విజయ దుందుబి



**పినపాక /తరంగాలు**

ఎస్ ఎస్ సి మార్చ్ 2024 ఫలితాల్లో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విజయ దుందుభి. మంగళవారం విడుదలైన ఎస్ ఎస్ సి ఫలితాల్లో ఎక్స్లెంట్ భాషా హై స్కూల్ విజయభేరి పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం లోని ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు సాధించిన జిపిఏ గ్రేడ్ 10/10 - 7, సాయి అక్షిత్ ,పవిత్ర ,హన్సిక,సాయిస్థా సుశాంత్, శ్రీలేఖ, స్ఫూర్తి,, 9.8-6, 9.5-2, 9.7-4, 9.3- 5, 9.2-5, 9.0-2 9 పైగా గ్రేడ్ సాధించిన విద్యార్థులు 31మంది 100% ఉత్తీర్ణత సాధించింది. ఏజెన్సీ ప్రాంతంలో ఇంతటి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారికి సహకరించిన



తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ కరస్పాండెంట్ ఖాదర్ డైరెక్టర్ యాకుబ్ , జానీ మియా ఖాన్ ,నరేందర్, సురేష్ ,లెనిన్ , నర్సారెడ్డి పాల్గొన్నారు.

# బుచ్చి రాములు ను సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**తరంగాలు న్యూస్ / మహబూబాబాద్**

నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన, శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పోందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ (ఐపీఎస్ ) తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ టి. బుచ్చి రాములు గారిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గారు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు పదవీ విరమణ పోందిన పోలీస్ అధికారి ప్రస్తుత స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గారు మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని, పదవీ విరమణ పోందిన తరువాత కుడా సమాజం నుండి గౌరవాన్ని



పోందేవారు కేవలం పోలీస్ అధికారులు మాత్రమే నని, పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని, నిరంతరం వ్యాయము, యోగా సాధన చేయాలని, పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళిక బద్దంగా పోదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోష కరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్,ఆర్.ఐ లు అనిల్ కుమార్, భాస్కర్, సోములు, సాంబశివరావు సిబ్బంది పాల్గోన్నారు.

# నయా గోబెల్స్ కెసిఆర్

**-అబద్దాల ప్రచారంపై మండిపడ్డ సిఎం రేవంత్**
**-గతేడాది ఓయూ వార్డెన్ లేఖ విడుదల**



**తరంగాలు-హైదరాబాద్**

కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. వెళ్లి ప్రతి చోట ఉస్మానియా యూనివర్శిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా తెలంగాణలోని యూనివర్శిటీలు మూసివేస్తున్నారన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి... గతంలో కూడా వేసవి సెలవులు సమయంలో ఇలాంటి సర్క్యులర్ వచ్చిందని అన్నారు. అదేదో ఇప్పుడే వచ్చినట్టు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి చేసిన పోస్టులో ఏమన్నారంటే...'మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్ నగర్‌లో, ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ న్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి నోటీసునే జారీ చేశారు. అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్టఅని రేవంత్ విమర్శలు చేశారు.

# ఈ ఐదేళ్లలో జగన్ చేసిన అభివృద్ధి ఏమిటి

**-సైకో పాలనను తరిమి కొడితేనే విముక్తి**
**-అభివృద్ధి అంటే బటన్ నొక్కడం కాదు**
**-సంపద సృష్టించి..పేదలకు పంచుతా**
**-దెందులూరు 'ప్రజాగళం' బహిరంగ సభలో బాబు**

**తరంగాలు-ఏలూరు,**

మన మేనిఫెస్టో అదిరిపోయిందని.. ఈ సైకో జగన్ మేనిఫెస్టో వెలవెల బోయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో అంటే మనం అయిదేళ్లలో చేయబోయే పనులని.. అంతేగానీ ఈ సైకో లాగా ఇంట్లో కూర్చుని బటన్ నొక్కేస్తానని అంటే కుదురుతుందా అని ప్రశ్నిచారు. తాను ఏం అభివృద్ధి చేయలేదని చెబుతున్నారు.. మరీ ఈ ఐదేళ్లలో జగన్ ఏం చేశారని చంద్రబాబు ప్రశ్నించారు. దెందులూరు 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సభలో టీడీపీ నేత వంగవీటి రాధా, ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్‌పై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. వంగవీటి



రాధాకృష్ణ సేవలు ఈ రాష్ట్రానికి చాలా అవసరమని చెప్పారు. ఆయన సేవలు భవిష్యత్తులో ఉపయోగించుకుంటామన్నారు. పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేనివాడు ఒక నాయకుడా.. పిల్లలను జగన్ గంజాయిపరం చేశారని ధ్వజమెత్తారు. కేసులకు భయపడొద్దని.. తప్పుడు కేసులు పెట్టేవారికి శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు తన మంచితనం చూశారని.. రాబోయే రోజుల్లో తన కఠినత్వాన్ని చూస్తారని హెచ్చరించారు. అబద్దాలు చెప్పడంలో జగన్ పీహెచ్‌డీ చేశారన్నారు. తప్పులు చేసిన వారిని కాదని, బాధితులపైనే కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు.కొత్తగా జగన్ గ్రాబింగ్ యాక్ట్ తెస్తున్నారని.. ఆ చట్టం అమలయితే, మన ఆస్తులు అన్నీతానే కైవసం చేసుకుంటారని ఆరోపించారు.జగన్‌ను చూడగానే గొడ&ఢలి జ్ఞాపకం వస్తుందని ఎద్దేవా చేశారు. కరెంట్ ఛార్జీలు పెంచనని చెప్పి తొమ్మిదిసార్లు పెంచాడన్నారు. ఆస్తిపన్ను మీద పన్ను, చెత్త మీద పన్ను.. పన్ను మీద పన్నులు వేశారని ఫైర్ అయ్యారు. తనపై చంద్రబాబు దాడి చేయడానికి ఎ÷-లాన్ చేస్తున్నారని.. జగన్, ఆయన భార్య భారతి, ఏ2 అంటున్నారని.. తనది హత్యా రాజకీయాలు చేసే మనస్తత్వమా అని చంద్రబాబు ప్రశ్నిచారు. తనది అభివృద్ధి చేసే రాజకీయమన్నారు. ఇలాంటి వ్యక్తిని శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పించాలని మందలించారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని జగన్ పక్కన పెట్టుకుని తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. సత్తా ఉంటే ప్రాజెక్టులు కట్టాలని హితవు పలికారు. తాను పోలవరం ప్రాజెక్టు పనులను ఎలా పరిగెత్తించానో అందరికీ తెలుసునని.. అలాంటి ప్రాజెక్టును జగన్ ముంచేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టుల ద్వారా దెందులూరుకి నీరిచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ మేనిఫెస్టోలో ఆడపడుచులకు ప్రాధాన్యత ఇచ్చానని ఉద్ఘాటించారు. వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటా.. అండగా ఉంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆడబిడ్డలకు రక్షణగా ఉంటా..

# పోలింగ్ విధులపై నేటినుంచి శిక్షణ

**తరంగాలు-భూపాలపల్లి,**



లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ పక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్ మిశ్రా 18 దరఖాస్తులను స్వీకరించారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# పదవ తరగతి విద్యార్థి విద్యార్థినిలకు శుభాకాంక్షలు

**- టీ ఎస్ ఎస్ ఏ వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**



**తరంగాలు //హైదరాబాద్ సిటీ //** రాష్ట్రంలో పదవ తరగతి లో పాసైన గురుకులాల్లో సంక్షేమ ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్స్ లో చదువుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఫౌండర్ కూరెళ్ళ మహేష్, దమళ్ళ సత్యం వేమూరి అజయ్.

# తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

**-గడపగడపకు ప్రచారంలో జగదీశ్ రెడ్డి**



సూర్యాపేట,
తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిలిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తధ్యం అన్నారు.

# బీజేపీ ఓటమితోనే దేశ ఐక్యత






**-దేశ ఉనికికే అది ప్రమాదకరం**
**-అందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ రాక్షస శక్తిగా ముందుకొస్తున్న బీజేపీని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒకే వేదికపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడ్డారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్ స్థానం మినహా మిగిలిన 16 చోట్లా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి రఘురాంరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అతిథులుగా హాజరయ్యారు.

**ఎన్డీఏను గద్దె దించడమే లక్ష్యం: తమ్మినేని వీరభద్రం**
పదేళ్ల మోడీ పాలనలో దేశానికి ప్రమాదకరంగా మారిన ఎన్డీఏ ప్రధాన శత్రువుగా ఇండియా కూటమి ఆవిర్భవించిందన్నారు. దీని ప్రధాన లక్ష్యం ఎన్డీఏను ఈ ఎన్నికల్లో గద్దె దించడమేనని తెలిపారు. బీజేపీ విధానపరంగా దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. బీజేపీ వెనుక ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చే ఓ ఫాసిస్టు సిద్ధాంతం ఉందన్నారు. బీజేపీ హిందూ రాజ్యమంటే ఆ మతంలోని అగ్రకులాల రాజ్యమని వివరించారు. భారత రాజ్యాంగంలో ముఖ్య సారాంశం సమానత్వాన్ని రూపుమాపే సనాతన మనుధర్మాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డుతొలగించుకుంటే మనుధర్మాన్ని స్వేచ్ఛగా అమలు చేయాలనేదే బీజేపీ వ్యూహంగా పేర్కొన్నారు. ప్రతిపక్షాలే కాదు రాజకీయ పార్టీలన్నింటినీ నిర్వీర్యం చేసి ఏకవ్యక్తి రాజ్యంలా దేశాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆర్థిక దోపిడీని విశృంఖలం చేసేందుకు పూనుకుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేసే చర్యలు...చివరకు వాక్‌స్వాతంత్ర్యాన్ని సైతం హరించేలా బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. బీజేపీని ఓడిరచడం ద్వారానే దేశ ఐక్యత సాధ్యమన్నారు. రాజకీయాలు వ్యాపారమయం అయ్యాయని, అధికారంలో ఉన్న పార్టీ చుట్టూ తిరిగే పరిస్థితులు ఉత్పనమయ్యాయని తెలిపారు. రామహాసహాయం రఘురాంరెడ్డి స్థానికుడు...ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ ఆయన స్వస్థలమని తెలిపారు. ఆయన గెలుపు బాధ్యతను సీపీఐ(ఎం) స్వీకరిస్తుందని, ఆయన అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసేలా చూస్తానని తమ్మినేని మాట ఇచ్చారు.

**దేశ రక్షణకు ఏకం కావాలి: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క**
దేశ రక్షణకు అందరం ఏకం కావాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను స్వయంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరానన్నారు. దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సంఘటితంగా వెళ్దామని ముందుకు వచ్చిన సీపీఐ(ఎం) నాయకత్వానికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సంపద ప్రజలకు చెందేలా చూడటమే కాంగ్రెస్, కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో పెడుతున్న బీజేపీని సాగనంపడమే ధ్యేయంగా ముందుకెళ్దామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

**సీపీఐ(ఎం) సహకారం మర్చిపోలేను: రెవెన్యూ మంత్రి పొంగులేటి**
తమ్మినేని సారథ్యంలో సీపీఐ(ఎం) సహకారంతోనే 2014లో నేను ఎంపీనయ్యానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విషయాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. అలాగే రామసహాయం రఘురాంరెడ్డికి కూడా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. దేశంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాక కార్మేడ్లు కోరుకున్న పాలనను అందిస్తామన్నారు. అక్షితల పేరుతో మాయ మాటలు చెప్పి బీజేపీ ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. ఈసారి ఎన్డీఏ కూటమిని ఇంటికి పంపి..నూటికి నూరుశాతం 'ఇండియా కూటమి' అధికారంలోకి వస్తుందని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. సీపీఐ(ఎం) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, ఎం.సుబ్బారావు, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బుగ్గవీటి సరళ, బంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వర్లు, వై.విక్రమ్, కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేశ్, మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, కె.పుల్లయ్య, బ్రహ్మచారి, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల వెంకటేశ్వర్లు, మద్దినేని బేబిస్వర్ణకుమారి, మిక్కిలినేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైరా, కొణిజర్ల లో కాంగ్రెస్ రోడ్ షో కోలాహలం

**-విశేషంగా తరలొచ్చిన సమీప గ్రామాల పార్టీ శ్రేణులు**
**-పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, రెవెన్యూ మంత్రి పొంగులేటి**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : వైరా/కొణిజర్ల:**
కాంగ్రెస్ ప్రచార పర్వంతో కొణిజర్ల, వైరా మండల కేంద్రాల్లో మంగళవారం రాత్రి సందడి నెలకొంది. కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ..వందలాది మందితో కొణిజర్ల నుంచి ప్రదర్శన ఆరంభమైంది. కొణిజర్ల, వైరాల్లోని ప్రధాన సెంటర్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రసంగించారు. మతతత్వ బీజేపీని నమ్మొద్దని, మాయమాటలతో పబ్బం గడిపే బీ ఆర్ ఎస్ లకు ప్రజలు గుణపాఠం నేర్పాలని కోరారు. బీఆర్ఎస్ పూర్తిగా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు పట్టించుకోకుండా.. విపక్షంలో కూర్చున్నాక..కేసీఆర్ కు అన్నదాతలు గుర్తుకు వస్తున్నారు అని చెప్పారు. రఘురాం రెడ్డి అందరికీ..లబ్ధి కలిగేలా చూసుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆయనకు భారీ విజయాన్ని అందించాలని కోరారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందని, మతతత్వ బీజేపీకి ఓటమి తప్పదని అన్నారు. ఇప్పటికే సర్వేలన్నీ..కాంగ్రెస్ వైపే ఉన్నాయని స్పష్టం చేశారు. అంబులెన్సులకు దారి చూపించిన మంత్రులు కొణిజర్ల రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు ప్రసంగిస్తున్న సమయాల్లో..రెండు అంబులెన్స్ లు ట్రాఫిక్ లో చిక్కుకున్న దృశ్యాలను వారు గమనించారు. వెంటనే.. మైకులో వాటికి దారి ఇవ్వాల్సిందిగా ప్రకటించి శ్రేణులను దగ్గరించి మరీ పంపించి వేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీ నారాయణ, పోట్ల నాగేశ్వర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ రోడ్ షో పాల్గొన్న బూర్గంపాడు మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





**పినపాక /తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం మహబూబాబాద్, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థులు నామ నాగేశ్వరరావు మాలోత్ కవిత కాంక్షిస్తూ నిర్వహించిన మాజీ సీఎం పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్న బూర్గంపాడు మండలం బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రిని కాపాడబోయి బాలిక మృతి



**తరంగాలు-ములుగు,**
కండ్లముందే కన్నతండ్రి నదిలో మునిగిపోతున్న తండ్రిని కాపాడబోయి కూతురు మరణించింది. గుండెలను పిండివేసే ఈ విషాదకర సంఘటన ములుగుజిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ములుగు జిల్లా మంగపేట మండలంలో కమలాపురానికి చెందిన నిఖిత సమీపంలోని గోదావరి నది వద్దకు తండ్రితో వెళ్లింది. అయితే తండ్రి సరదాగా స్నానం చేసేందుకు గోదావరిలో దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో ఈతరాక మునిగిపోతుండగా ఒడ్డున ఉన్న కుమార్తె చేయి అందించి బయటకు లాగింది. ఇదే క్రమంలో బండమీద నుంచి ఆమె కాలుజారి గోదావరిలో పడి మునిగి మృతి చెందింది. బాలిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది

# హేమలతసురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఎన్నికల ప్రచారం



**తరంగాలు-కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా అపురూప కాలనీ లో శివాలయం వీధి లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న 130 డివిజన్ ప్రధాన కార్యదర్శి మహిళా పద్మవతి.. నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రచారం చేయడం జరిగింది..

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన మైనార్టీ అమ్మాయి

**తరంగాలు-ఆమనగల్లు**



ఆమనగల్లు పట్టణంలోని బాలికలప్రభుత్వ జిల్లాపరిషత్ హై స్కూల్ లోపదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ముస్లిం మైనార్టీ అమ్మాయి ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన. చాంద్ పాషా. షాహిన్ బేగం.కూతురు.సానియా పదోవ తరగతి ఫలితాల్లో9.3 జిపిఎ సాధించింది. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన పదోవ తరగతి ఫలితాల్లో ఉత్తమప్రతిభను సాధించడం పట్ల. తల్లిదండ్రులు చాంద్ పాషా.షాహిన్ బేగం. సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రచారంలో పాల్గొన్న 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

**తరంగాలు-కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు 129 సురారం డివిజన్ శివలయ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మాట్లాడుతు కాంగ్రెస్ పాలనలో కరువు కష్టాలు మొదలైనాయి, కరంటూ కోతలు, నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు, మే 13న జరిగే ఎన్నికల్లో డిల్లి పార్టీలను నమ్మవద్దని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనియర్ నాయకులు మధు మోహన్ గారు, మహేశ్వర రెడ్డి మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, ముకుంద రావు, కిరణ్ కుమార్ , డేవిడ్, పవన్, గోపాల్ నాయక్, ప్రసాద్ నాయక్, ప్రశాంత్, మాజీ వార్డు సభ్యులు శైనజ్ బేగం, తారా భాయ్, రాధా,చిట్టి, కవిత లావణ్య, ధనలక్ష్మి గారు, సుభద్ర, భాగ్యా, రాణి, లతా తదితరులు పాల్గొన్నారు.

# సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

### -.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి

**తరంగాలు- కుత్బుల్లాపూం**



ఉదయం ఉద్యానవనంలో వ్యాయాయం మరియు సేద తీర్చుకోవడానికి వస్తున్నటువంటి ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని చేస్తూ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఎటువంటి కార్యక్రమాలు చేపడుతుందో ప్రజలకు వివరంగా తెలియజేసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎం.పీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్న. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో దండే రాజు, సంజయ్ కుమార్ , సతీష్ కుమార్, పవన్ , జయభారత రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సొంత గూటికి కార్పొరేటర్ గందె కల్పన నవీన్

### -ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరిక

**తరంగాలు-:/వరంగల్ జిల్లా ప్రతినిధి:**




వరంగల్ తూర్పులో రోజురోజుకు రాజకీయంగా ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత రెండు నెలలుగా ఏ వర్గానికి చెందినవారు ఆ వర్గంతో కొంతమంది కార్పొరేటర్లు ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాగా గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ సొంత గూటికి చేరుతున్నారని ఇటీవల ప్రచారమాధ్యమాలలో ప్రచారం జోరుగా సాగింది. ఎట్టకేలకు వారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిజెపి పార్టీలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో చేరుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా వీరితో పాటు డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు బిజెపి కండువా కప్పుకోనున్నారు.

# ఆర్థికంగా రాష్ట్రాన్ని చిందరవందర చేసిన కెసిఆర్

### -కెసిఆర్ తీరువల్ల రాష్ట్రం అధోగతి -మండిపడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**తరంగాలు-ఖమ్మం,**



గత ప్రభుత్వం ఆర్థిక దివాళకు కారణమయ్యిందని ,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు ఈ రాష్ట్రంలో పాలనను చిందరవందరగా చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, ఆర్థిక దోపిడీ చేసి, అస్తవ్యస్తం చేసిన ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క రైతుకి రైతుబంధు అందజేస్తామని స్పష్టం చేశారు. 'నాగార్జునసాగర్ నీళు ఎందుకు రాలేదని నిన్న ఓ పెద్దమనిషి వచ్చి అడుగుతున్నాడు. నువ్వు జూన్, జూలై, ఆగస్టులో ఇవ్వలేదు. సెప్టెంబర్‌లో ఇవ్వలేదు. ఇప్పుడు నీళ్లు లేవు అంటున్నావు.. మరి నువ్వు ఎందుకు ఇవ్వలే. రాష్ట్రంలో కరెంటు పోయిందని కథలు చెప్తున్నాడు. 10 ఏళ్లుగా అబద్దాలు చెప్పావు. ఇంకా అబద్దాలు చెప్తే ప్రజలు నమ్మరు. ఇకనైనా అబద్దాలు చెప్పడం మానేయ్' అంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి తుమ్మల పరోక్షంగా విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి అంతా అండగా ఉందామని పిలుపునిచ్చారు. 'మీ అందరి కష్టంతో.. మీ సహకారంతో.. మీ కృషితో మేమందరం నేడు ఈ స్థానంలో ఉన్నాము. మొట్టమొదటి నుంచి కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తని గౌరవంగా చూసుకుంటాం. మీ అనుమతి లేకుండా కొత్తగా ఎవరిని పార్టీలో చేర్చుకోము. 40 ఏళ్లుగా కాంగ్రెస్ జెండాను మోసి పార్టీ కోసం జీవితాన్ని త్యాగం చేసిన కార్యకర్తకే నా మొదటి ప్రాధాన్యత. జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా ఉంటుంది. అందరం క్రమశిక్షణతో నడుచుకుందాం. క్రమశిక్షణ తప్పి మాట్లాడితే అది మనకు, మన పార్టీకి అవమానం. ఈ విషయాన్ని మర్చిపోవద్దు. కాంగ్రెస్ కార్యకర్త కూడా చిరస్థాయిగా నిలబడి ఉంటాడు. జిల్లా అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తాం' అని మంత్రి స్పష్టం చేశారు. ఈ దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టిన గాంధీ కుటుంబం కోసం పని చేద్దామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిద్దామని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని కార్యకర్తల సమావేశంలో మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కే మెండుగా విజయ అవకాశాలు

### -ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్పి. ప్రవీణ్

**అచ్చంపేట డివిజన్ ప్రతినిధి**



స్థానికుడైన ఉన్నత విద్యావంతులు వాలంటరీ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని నియోజకవర్గంలో చర్చ జోరుగా సాగుతోంది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత 10 సంవత్సరలుగా కెసిఆర్ ప్రభుత్వంలో గురుకులం కార్యదర్శిగా పనిచేసి ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉన్నత అభ్యాసం కొరకు విశేషంగా కృషి చేసిన వ్యక్తిగా ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత హార్వాడ్ యూనివర్సిటీ అమెరికాలో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివి మొట్టమొదటి తెలంగాణ ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ చరిత్ర కెక్కారు. 26 సంవత్సరాలు అద్భుతమైన ఐపీఎస్ అధికారిగా ప్రభుత్వ సర్వీసులో సేవలందించారు. హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ మరియు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా సేవలందించి న అతను అంతకుముందు కరీంనగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాలో ఎస్పీగా పని చేశారు తాను కన్న బిడ్డలకు రిజర్వేషన్లు వద్దని వదులుకున్న నిస్వార్థపరుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. అడిషనల్ డీజీపీ స్థాయిలో ఉండి సాధారణ ఇల్లు కట్టుకోలేని ఇప్పటికీ అదే ఇంట్లో నివసిస్తున్న నాయకుడు. ప్రతి సంవత్సరానికి 400 మంది విద్యార్థులను డాక్టర్లు తయారు చేశారు. నిరుపేద గిరిజన బాలిక మరియు నిరుపేద దళిత బాలుడు ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరం చేసి చెక్కుచెదరని అంతర్జాతీయ స్థాయి రికార్డును ఆయన నమోదు చేయించారు. హెూదాలో పనిచేసి ప్రభుత్వ వ్యవస్థలపై పూర్తిస్థాయిలో అవగాహన అధికారి ఏడేళ్ల సర్వీస్ ఉండగానే ప్రజాసేవ కోసం నెలకు రెండు లక్షల వచ్చే వేతనాన్ని వదులుకొని ఉద్యోగానికి రాజీనామా చేసి ఒక జాతీయస్థాయి పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పీకి తెలంగాణ పార్టీ అధ్యక్షుడిగా పని చేయడంలో రాజకీయమైన సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న నాయకుడు. తెలంగాణ రాష్ట్రంలో పర్యటించి భౌగోళిక ఆర్థిక సామాజిక విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడు ప్రవీణ్ కుమార్ నిరుద్యోగుల సమస్యలపై పరిష్కారం కోసం అమర నిరాహార దీక్ష చేసిన బాధ్యతగల నాయకుడు ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా యువతకు ప్రజానీకానికి అవసరం ఉన్న వాటిని సాధించే దమ్మున్న నాయకుడు నాగర్కర్నూల్ ఎంపీగా గెలిపిస్తే నాగర్కర్నూల్ ప్రాంతానికి ప్రపంచ స్థాయి అభివృద్ధికి అభివృద్ధికి అందించి నాగర్కర్నూల్ ప్రాంతాన్ని ప్రపంచ పటంలో నిలుపుతానని ఆయన నియోజకవర్గంలోని గద్వాల, వనపర్తి ,నాగర్ కర్నూల్ జిల్లాలో ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని కుదురుతంగా నిర్వహిస్తూ ఉన్నారు. ప్రవీణ్ కుమార్ చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తోంది ఫోటో రైటప్: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నాగర్ కర్నూల్ పార్లమెంట్

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### -అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

**తరంగాలు-వనపర్తి**



వనపర్తి జిల్లా పానగల్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ దొడ్ల పద్మనాభ రెడ్డి, పిసి 1295 1989 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 35 సంవత్సరాల 3 నెలల 27 రోజులు సర్వీసు పోలీసు శాఖ లో అమూల్యమైన సేవలు అందించి మంగళవారం పదవి విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని, పదవి విరమణ పొందుతున్న పద్మనాభ రెడ్డి సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి 37 సంవత్సరాల పై చిలుకు సర్వీస్ పూర్తి చేసుకుని చేసిన సేవను మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీ చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సెక్షన్ సూపర్డెంట్ ను ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం గారు రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, పానగల్ ఎస్ఐ వేణు, సూపరింటెండెంట్ లు ఇంతియాజ్, అశోక్ శెట్టి, రాజేందర్ పాల్గొన్నారు.




# ఒక్కటీ అడక్కు'.. రన్ టైం ఎంతంటే.?

అల్లరి నరేశ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమాకు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా.. ఫరియా అబ్దుల్లా కథనాయికగా నటిస్తుంది. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ చిత్రం మే 03న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీకి ఇంకా రెండు రోజులే ఉండడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. 2 గంటల 14 నిమిషాలు ఫుల్ ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ చిత్రం రాబోతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రచయిత - అబ్బూరి రవి, ఎడిటర్‌లి- చోటా కె ప్రసాద్, డోప్ సూర్య, సంగీత దర్శకుడు గోపీ సుందర్

# తెలుగులోకి ప్రేమలు బ్యూటీ.. ఆ యంగ్ హీరోతో ఛాన్స్ కొట్టేసిందా.?




రొమాంటిక్ కామెడీ ప్రేమలు సినిమాలో మమితా బైజు టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. మలయాళ ఇండస్ట్రీలో తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. తెలుగులోనూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. హీరోయిన్ మమితా బైజు అందానికి నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. కేరళలోని కొట్టాయం జిల్లా కిడంగూర్‌లో ఆమె డా.బైజు కృష్ణన్, మినీ బైజు దంపతులకు జన్మించింది. ఆమెకు మిధున్ బైజు అనే అన్నయ్య ఉన్నాడు షార్ట్ ఫిలిమ్స్ లో నటించి ప్రేక్షకులను మెప్పించింది మమిత.. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఇక ఇప్పుడు ప్రేమలు సినిమా సూపర్ హిట్ గా నిలవడంతో ఈ చిన్నదానికి క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయని తెలుస్తోంది. తెలుగులో ఓ యంగ్ హీరో సినిమాలో మమితా బైజు నటిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఓ రొమాంటిక్ ఎంటర్టైన్మెంట్ గా తెరకెక్కే సినిమాలో మమితా బైజు హీరోయిన్ గా ఫిక్స్ అయ్యిందని త్వరలోనే అప్డేట్ రానుందని టాక్. ప్రస్తుతం రెబల్ అనే తమిళ్ సినిమాలో నటిస్తుంది మమితా బైజు. త్వరలోనే ఈ అమ్మడు స్ట్రయిట్ గా తెలుగులో అడుగు పెడుతుందని టాక్ రావడంతో ఈ అమ్మడి అభిమానులు ఖుష్ అవుతున్నారు.

# పరిశ్రమలో తగినంత గుర్తింపు రాలేదు అగ్ర కథానాయిక ఇలియానా



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా అగ్ర కథానాయకుల సరసన అలరించారు ఇలియానా. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను నటించిన ఓ బాలీవుడ్ చిత్రం తర్వాత దక్షిణాదిలో అవకాశాలు తగ్గాయన్నారు. '2012లో అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన 'బర్ఫీ'లో ప్రధానపాత్ర పోషించాను. అప్పటికే నేను దక్షిణాదిలో ఫుల్ బిజీ. బర్ఫీ కథ చాలా నచ్చింది. అలాంటి చిత్రాల్లో అవకాశాలు అరుదుగా వస్తాయనిపించింది. దాన్ని వదులుకోవడం తెలివి తక్కువతనంగా భావించాను. అందుకే ఓకే చేశా. అనుకున్నట్లుగానే అది ప్రేక్షకాదరణ పొందింది. దీంతో అందరూ నేను దక్షిణాదిని వదిలేసి బాలీవుడ్‌కు మకాం మార్చానని అనుకున్నారు. ఇక సౌత్ ఫిల్మ్స్‌లో నటించనని భావించారు. ఆ అపోహతోనే నాకు అవకాశం ఇచ్చేందుకు దర్శకనిర్మాతలు ఆసక్తి చూపలేదు. బాలీవుడ్‌కు వెళ్లాక నేను సినిమాలు ఎంపిక చేసే విధానంలో మార్పు వచ్చింది. చాలా సెలక్టివ్‌గా వ్యవహరించా. ఏ పని అయినా నిజాయితీగా చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాను. కానీ పరిశ్రమకి వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా.. నాకు రావాల్సిన గుర్తింపు రాలేదనిపిస్తుంది. దానికి కారణం కూడా తెలీదు' అని చెప్పారు.తాజాగా ఇలియానా 'దో ఔర్ దో ప్యార్'తో ప్రేక్షకులను పలకరించారు. విద్యాబాలన్, ప్రతిక్ గాంధీలు ఇందులో కీలకపాత్రలు పోషించారు. ఇటీవల విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ అందుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి మాతృత్వాన్ని ఆస్వాదిస్తోంది.




# 'హరి హర వీరమల్లు' నుంచి టీజర్ అప్‌డేట్

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఏపీ ఎన్నికల బిజీలో ఉన్న విషయం తెలిసిందే. మే 13న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు జరుగనుండగా.. ప్రచారంలో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. అయితే పవన్ ఎన్నికల కంటే ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ఒకటి హరిహర వీరమల్లు జాగర్లమూడి క్రిష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఏపీ ఎన్నికల అనంతరం మళ్లీ షూటింగ్‌లో జాయిన్ కానున్నాడు పవన్. అయితే చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి కొత్త అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను మే 02న ఉదయం 9 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. ధర్మం కోసం యుద్ధం! గురువారం 9 గంటలకు అంటూ చిత్రయూనిట్ రాసుకోచ్చింది.

# ఎగ్‌ఫ్రీజింగ్ చేయించా నటి మెహ్రీన్ వెల్లడి



ఇటీవల హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చేసిన కామెంట్స్ ఫిల్మ్ వర్గాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుత రోజుల్లో సరైన రిలేషన్ షిప్ దొరకడం చాలా కష్టమని.. అందుకే తాను ఎగ్ ఫ్రీజింగ్ గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. దీంతో అసలు ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఏంటీ ? అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఎగ్ ఫ్రీజింగ్ అంటే వయసులో ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన అండాల్ని భద్రపరచుకోవడం. కావాల్సినప్పుడు పిల్లలను కనే వెసులుబాటు కల్పిస్తోన్న ఈ సంతాన పద్ధతిని చాలా మంది హీరోయిన్స్ పాటిస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ ఈ ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోగా.. ఇప్పుడు హీరోయిన్ మెహ్రీన్ కూడా ఆ జాబితాలో చేరారు. తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకున్నానని.. గత రెండేళ్లుగా దీనికోసం ప్రయత్నిస్తున్నట్లు ఓ వీడియోను షేర్ చేస్తూ అసలు విషయం బయటపెట్టింది. 'ఇది నా వ్యక్తిగత విషయం.. కానీ అందరితో పంచుకోవాలా ?వద్దా? అని చాలాసార్లు ఆలోచించాను. కానీ నాలాంటి చాలా మంది మహిళలు ఈ ప్రపంచంలో ఉన్నారు. ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి ?ఎప్పుడు పిల్లలను కనాలి ? అని ఇంకా నిర్ణయించుకోలేకపోతున్నారు. భవిష్యత్తు కోసం ఇది చాలా ముఖ్యం అని నేను భావించాను. దీని గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడడం లేదు. కానీ ఇప్పుడు మారుతున్న టెక్నాలజీ సాయంతో మన కోసం మనం మంచి నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. తల్లి కావాలనేది నా కల. కానీ అందుకు కొన్ని సంవత్సరాలు ఆలస్యం కావచ్చు. అందుకే ఈ ఎగ్ ఫ్రీజింగ్. ఆసుపత్రులంటే భయం ఉన్న నాలాంటి వారికి ఇది పెద్ద సవాలుగా మారింది. ఎందుకంటే హార్మోన్ల ఇంజక్షన్స్ కారణంగా నేను ఆసుపత్రికి వెళ్లిన ప్రతిసారీ కళ్లు తిరిగి పడిపోయాను. ఇది విలువైదేనా అని అడిగితే కచ్చితంగా అవును అని చెబుతాను. మీరు ఏ పని చేసినా మీకోసమే చేయండి.. ఇందుకు ఎప్పుడూ నా పక్కనే ఉన్న నా గైనకాలజిస్ట్ డాక్టర్ రిమ్మీ.. మా అమ్మకు ధన్యవాదాలు' అంటూ మెహ్రీన్ రాసుకొచ్చారు. ప్రస్తుతం మెహ్రీన్ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com